నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 27 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 27, 2023 | JANAGAON | 3




మానుకోటలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు

## కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న ఆ పార్టీని బొందపెట్టాలి
- ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు
- హస్తం పార్టీలో సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు గ్యారెంటీ ఇవ్వాలి
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

4



భట్టుపల్లిలో వర్ధన్నపేట సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేశ్, నాగుర్ల వెంకటేశ్వర్లు, మార్నేని రవీందర్‌రావు తదితరులు



# జన నేత రాకకోసం..

## నేడు ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక

- మానుకోట శివారు శనిగపురంలో మహబూబాబాద్, నగర శివారు భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ సభలకు ఏర్పాట్లు పూర్తి
- ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహణ
- ఆయాచోట్ల మంత్రి సత్యవతి, చీఫ్‌విప్ దాస్యం, ఎంపీ కవిత పర్యవేక్షణ
- భద్రత కట్టుదిట్టం.. పకడ్బందీగా పార్కింగ్, ఇతర వసతులు
- లక్షలాదిగా తరలిరానున్న ప్రజలు, అభిమానులు, బీఆర్‌ఎస్ శ్రేణులు
- ఇప్పటికే గులాబీమయమైన రెండు నియోజకవర్గాలు

4లో

జనగామ గడ్డ నుంచి ఈ నెల 16న ఉమ్మడి జిల్లా ఎన్నికల శంఖారావాన్ని పూరించిన జననేత.. బీఆర్‌ఎస్ అధినేత.. సీఎం కేసీఆర్ నేడు మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు విచ్చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మానుకోట శివారులోని శనిగపురంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించే మహబూబాబాద్ నియోజకవర్గ సభ, మధ్యాహ్నం 3గంటలకు నగర శివారులోని భట్టుపల్లిలో ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధన్నపేట నియోజకవర్గ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారు. ఈ మేరకు ఆయాచోట్ల హెలిప్యాడ్, సభావేదికల ఏర్పాట్లను ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ కవిత పరిశీలించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడా ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు వసతులు కల్పించారు. కాగా భారీ హోర్డింగ్‌లు, కటౌట్లు, ఫ్లెక్సీలతో రెండు నియోజకవర్గాలు గులాబీమయమయ్యాయి.

*- మహబూబాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ)/ మడికొండ*



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ గుండెల్లో రైళ్లు..

- బూటకపు హామీలతో వచ్చే పగటి వేషగాళ్ల మాటలు నమ్మొద్దు
- కార్యకర్తలను ఆదుకునే బాధ్యత నాదే..
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి

8లో

## రైతుబంధు ఆపాలనడం సిగ్గుచేటు

- కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- రాయిగూడెం, తాటికాయల, కరుణాపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

8లో



కరుణాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం



చిట్యాలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- మీ కష్టసుఖాల్లో తోడుంటా..
- సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత విధానాలు
- జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలంలో విస్తృత ప్రచారం
- బోనాలు, బతుకమ్మలతో ఘనస్వాగతం పలికిన మహిళలు

8